క్లుప్తంగా

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

వైరా: కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ముజమ్మిల్ ఖాన్‌ను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీతారామ ప్రాజెక్ట్ లింక్ కెనాల్ నిర్మాణంలో భాగంగా ఏన్కూరు మండలంలో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం పెంచడానికి కృషి చేయాలని కోరారు. డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌తో పాటు పోట్ల నాగేశ్వరరావు, బొర్రా రాజశేఖర్, పమ్మి అశోక్, పగడాల మంజుల, శీలం వెంకటనర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ



రిక్షా కార్మికులకు నిత్యావసరాలు అందజేస్తున్న కొనకళ్ల సుధారాణి

సత్తుపల్లి: వృద్ధాప్యం వల్ల పని చేయలేని స్థితిలో ఇబ్బంది పడుతున్న రిక్షా కార్మికులు నలుగురికి సత్తుపల్లి పట్టణానికి చెందిన సుధా హెర్బల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, సనాతన ఆయుర్వేద వైద్యురాలు కొనకళ్ల సుధారాణి నెలకు సరిపడా బియ్యం, సరుకులు పంపిణీ చేశారు. శుక్రవారం ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె రిక్షా కార్మికులకు నెలకు సరిపడా బియ్యం, సరుకులు అందించారు.

ఆర్థిక సాయం



మృతుడి కుటుంబానికి రూ.58వేలు అందిస్తున్న ఎంపీడీఓ చిన్ననాగేశ్వరరావు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మండలం రామానగరం గ్రామ పంచాయతీ ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న వి.ప్రసాద్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఉపాధిహామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ స్నేహితులు కలిసి రూ.58వేలను పోస్టాఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన పుస్తకాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ చిన్ననాగేశ్వరరావు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కృష్ణయ్య, ఈజీఎస్ ఏపీఓ బాబురావు, ఈజీఎస్ ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

'మతం వల్ల అభివృద్ధి జరగదు'



మాట్లాడుతున్న వీరభద్రరావు

తల్లాడ: మతం వల్ల అభివృద్ధి జరగదని, మతం పేరిట విధ్వంసాలు జరుగుతాయని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు మల్లెంపాటి వీరభద్రరావు అన్నారు. తల్లాడలో శుక్రవారం సీపీఎం రాజకీయ శిక్షణా తరగతుల ముగింపు సమావేశంలో ఆయన ప్రసంగించారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం మతాన్ని పోషిస్తుందన్నారు. కమ్యూనిస్టులు శాస్త్రీయంగా పోరాడితే ఫలితాలు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఐనాల రామలింగేశ్వరరావు, శీలం సత్యనారాయణరెడ్డి, శీలం ఫకీరమ్మ పాల్గొన్నారు.

మతోన్మాదంతో దేశానికి ప్రమాదం..



మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

బోనకల్: బీజేపీ మతోన్మాద విధానాలు దేశ ప్రజలకు ఎంతో ప్రమాదకరమని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని జానకీపురంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలు భారత రాజ్యాంగం ప్రమాదంలో పడబోతుందన్నారు. సీపీఎం పతాకాన్ని చింతలచెరువు కోటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని సీపీఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు ప్రిన్సిపల్‌గా వ్యవహరించగా.. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బండారు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నో ఉపయోగాలు

సత్తుపల్లిటౌన్ కోర్టులో యోగా చేస్తున్న అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీనివాస్, జడ్జీలు ఖాసీంసాహెబ్, వద్దే లావణ్య



మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాలు, కార్యాలయాలు, యోగా శిక్షణా కేంద్రాలతో పాటు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాయకులు యోగాసనాలు వేశారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు యోగా ఆకారంలో కూర్చున్నారు. అనంతరం యోగా గురువులు.. దాని ప్రాముఖ్యత, అందులోని మెలుకువలపై వివరించి యోగాను అలవాటు చేసుకోవాలన్నారు. యోగాసనాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

– సాక్షి నెట్‌వర్క్



మధిర: శ్రీశ్రీ స్కూల్ ఆఫ్ యోగా ఆధ్వర్యాన..



సత్తుపల్లిలో ధార్మిక సంస్థల ప్రదర్శన



పెనుబల్లి: యోగా అక్షరాల ఆకారంలో.. అడవిమల్లెల రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినులు



వైరారూరల్: ముసలిమడుగులోని ఎస్టీ గురుకుల పాఠశాలలో..



కొణిజర్లలో..



చింతకాని: రామకృష్ణాపురం సెయింట్ థెరిస్సా పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు



ఎర్రుపాలెం: నారాయణపురంలో..



ఏన్కూరులో యోగా చేస్తున్న విద్యార్థులు



ముదిగొండ: బాణాపురం పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



తల్లాడలో..



సత్తుపల్లిలో యోగా అక్షరాల ఆకారంలో..



వైరా: మేరీ ఇమ్మక్యులేట్ పాఠశాలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



కల్లూరురూరల్: కొర్లగూడెం ప్రభుత్వ స్కూల్‌లో పిల్లలకు యోగా నేర్పిస్తున్న ఉపాధ్యాయుడు



కొణిజర్ల: తనికెళ్ల ఉన్నత పాఠశాలలో..



సత్తుపల్లిరూరల్: యోగా చేస్తున్న సాయిస్ఫూర్తి విద్యార్థులు



కల్లూరురూరల్: కాకతీయ షుగర్ ఫ్యాక్టరీలో యోగాసనాలు చేస్తున్న ఉద్యోగులు

అనాథాశ్రమాల్లో ఉచిత వైద్య పరీక్షలు



మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

మధిర: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్కే ఫౌండేషన్, మదర్ థెరిస్సా సేవాసదనం, ఆదరణ ఫౌండేషన్, మత్తు పదార్థ బానిసల పునరావాస కేంద్రం చేయూత.. తదితర అనాథ ఆశ్రమాల్లో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి.. అనంతరం మందులు పంపిణీ చేశారు. మదర్ థెరిస్సా సేవాసదనానికి డాక్టర్ చంద్రమోహన్ రూ.5,000 నగదు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చంద్రమోహన్, మరో రిటైర్డ్ అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ సూర్య ప్రకాష్‌రావు, రిటైర్డ్ హెడ్మాస్టర్ నాగేశ్వరరావు, రిటైర్డ్ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ హరినాథ్, పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, పుల్లఖండం సత్యనారాయణ మూర్తి, రిటైర్డ్ సూపరింటెండెంట్ దొర్నాల సుభాకర్,, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధిర పట్టణంలో 85 మంది అభాగ్యులకు ఉచిత వైద్య సేవలను అందించిన జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ బాధ్యులకు మాధవరపు నాగేశ్వరరావు, దొర్నాల రామకృష్ణ, గోపాలరెడ్డి, నిస్సి హరిణి, స్వర్ణలత కృతజ్ఞతలు తెలిపారు.

వివక్ష తొలగింది..



మాట్లాడుతున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

బోనకల్: ఇప్పటి వరకు విద్యా వ్యవస్థలో ఉన్న పెద్ద వివక్ష తొలగిందని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు అన్నారు. పీఈటీలు పండిట్‌లను అప్‌గ్రేడ్ చేయాలని గత కొన్నేళ్లుగా యూటీఎఫ్ పోరాడుతుందన్నారు. ప్రాథమిక పాఠశాలలకు హెచ్‌ఎం పోస్టు ఏర్పాటు చేసి పదోన్నతులు కల్పించాలన్నారు. ప్రతీ పాఠశాలకు ఒక ఇంగ్లిష్ మీడియం ఉపాధ్యాయుడు ఉండాలన్నారు. ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయం వెనక కీలక భూమిక ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి నిర్వహించారన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ప్రీతమ్, రామకృష్ణ, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్ పర్యటన

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలో శుక్రవారం జిల్లాపరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ పర్యటించారు. తొలుత గ్రామంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు హాజరు పట్టికను పరిశీలించారు. పాఠశాల మౌలిక సదుపాయాల గురించి హెచ్‌ఎంని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజన కార్మికులతో మాట్లాడారు. విద్యార్థులకు అందించాల్సిన మెనూ ప్రకారం అందిస్తున్నారా అని ప్రశ్నించారు. గ్రామంలోని ప్రాథమిక ఆస్పత్రి సందర్శించారు. నూతనంగా చేపట్టిన ఆస్పత్రి నిర్మాణ పనుల నిర్వహణ తీరు పరిశీలించారు. ఆస్పత్రి డాక్టర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శీలం కవిత, బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, ఎంపీటీసీలు సూరనేని రామకోటేశ్వరరావు, సంక్రాంతి కృష్ణారావు, సగ్గుర్తి కిశోర్, నాయకులు యన్నం శ్రీనివాసరెడ్డి, నీలం రవికుమార్, శీలం నరేందర్‌రెడ్డి, ఇనపనూరి భాస్కర్, వేమిరెడ్డి బాలరాఘవరెడ్డి తదితరులు ఉన్నారు.



బనిగండ్లపాడు ఆస్పత్రిలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్

రైతులకు రుణమాఫీ చేయాలి



వైరా తహసీల్ ఎదుట ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు

వైరా: బ్యాంకులో అప్పు ఉన్న ప్రతి రైతుకు ప్రభుత్వం ప్రకటించిన రూ.2 లక్షలు రుణమాఫీ చేయాలని షరతులు పెట్టి రైతులకు రుణమాఫీ, రైతు భరోసాలో కుదించే ఆలోచన చేస్తే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం లేవదీస్తామని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. రైతులందరి రుణాలు మాఫీ చేయాలని కోరుతూ.. ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసీల్ ఎదుట ఆందోళన నిర్వహించి తహసీల్దార్ కేవీ శ్రీనివాస్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ.. రేషన్‌కార్డులు, పట్టాదారు పాస్‌పుస్తకాల పేరుతో రైతు రుణాలను కుదించే ప్రయత్నం రాష్ట్రప్రభుత్వం చేస్తుందన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి బ్యాంకు రుణాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చలపతిరావు, సాంబశివరావు, శరాబంధి, నాగేశ్వరరావు, రామకృష్ణ, మల్లిఖార్జున్, రోషన్ బేగ్, పురుషోత్తం, బాబు, సుధీర్, రవి, మురళి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని రకాల పంట రుణాలు మాఫీ చేయాలి..

కొణిజర్ల: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం అన్ని రకాల పంట రుణాలకు రూ.2 లక్షలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి తహసీల్దార్ వి.రాంబాబుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ అన్ని రకాల పంట రుణాలను మాఫీ చేయాలన్నారు. వానా కాలం సీజన్ ప్రారంభం అయినందున ఎరువులు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పఠాన్ ఖాసీమ్ ఖాన్, రొంటె గంగయ్య, అన్వర్ పాషా, లచ్చన్న, దస్రు, మంగపతి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యలు

సత్తుపల్లిరూరల్: మండలంలోని కిష్టారం గ్రామం నుంచి సత్తుపల్లి వరకు వచ్చే జాతీయ రహదారిపై కిష్టారం ఓసీ సింగరేణి గని సమీపంలో వాహనదారులకు జరుగుతున్న ప్రమాదాల దృష్ట్యా శుక్రవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు విజ్ఞప్తి మేరకు సత్తుపల్లి డివిజన్ ఆర్ అండ్‌బీ అధికారులు స్పందించారు. ఈ రోడ్డు మార్గంలో రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేసిన వాహనదారులకు రక్షణ సూచికలు ఏర్పాటు చేస్తున్నట్లు కిష్టారం ఓసీ పీఓ ఎంవీ నర్సింహారావు తెలిపారు. వాహనదారులు ఏర్పాటు చేసిన రక్షణ సూచనకలు గమనించి సురక్షితంగా చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ ఆర్ అండ్‌బి ఇంజనీరు నాగేశ్వరరావు, సింగరేణి సివిల్ ఇంజనీర్ రవికుమార్, సివిల్ సూపర్‌వైజర్ రవీందర్ పాల్గొన్నారు.



జాతీయ రహదారిపై సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్న ఆర్అండ్‌బీ, సింగరేణి అధికారులు


పరిసరాల పరిశుభ్రత పాటించాలి

వేంసూరు: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు.. పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీఓ రంజిత్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని 26 గ్రామ పంచాయతీల్లో డ్రైడే.. ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఫ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించిన మండల పంచాయతీ అధికారి రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. వర్షకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు పాటించడంతో పాటు ఇంటి పరిసరాల్లో మురుగు నీరు నిల్వ లేకుండ చర్యలు తీసుకోవాలని సూచించారు.

తండ్రికి తలకొరివి పెట్టిన తనయ

కారేపల్లి: తండ్రి అనారోగ్యంతో మృతి చెందటంతో.. తానే కొడుకై, తండ్రికి తలకొరివి పెట్టింది ఓ కూతురు. మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో బొల్లి నాగేష్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా.. మృతుడి కుమార్తె రజిత తలకొరివి పెట్టింది. మృతుడికి భార్య సావిత్రి ఉన్నారు.

పాలాభిషేకం



మంత్రి తుమ్మల చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కల్లూరురూరల్: సూర్యాపేట నుంచి దేవరపల్లి వెళ్లే గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవేకు కల్లూరు మండలంలోని లింగాల గ్రామం వద్ద ఎగ్జిట్ పాయింట్‌ను మంజూరు చేయించినందుకు గాను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం లింగాల గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పసుమర్తి చందర్‌రావు మాట్లాడుతూ.. లింగాల వద్ద ఎగ్జిట్ మంజూరు చేయించడం వల్ల కల్లూరు మండల ప్రజానికానికి ఎంతో ఉపయోగం కలుగుతుందని పేర్కొన్నారు. నేషనల్ హైవే లింగాల స్టేజి వద్ద ఎగ్జిట్ మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చందర్‌రావు, సత్యంబాబు, ప్రభాకర్‌రావు, సత్యం, వెంకటేశ్వరరావు, తురాబ్ అలీ, యాస శ్రీకాంత్, టీడీపీ నాయకులు రంగారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే బదిలీలు చేయాలి

కారేపల్లి: గిరిజన సంక్షేమ శాఖలో బదిలీలు, పదోన్నతులు షెడ్యులు వెంటనే విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డీఎస్ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో మధ్యాహ్న విరామ సమయంలో బదిలీలు, పదోన్నతులు షెడ్యూల్ విడుదల చేయాలని ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన సంక్షేమ శాఖలో బదిలీలు, పదోన్నతుల కోసం ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నారని, విద్యాసంవత్సరం ప్రారంభం అయినప్పటికీ ఆ శాఖ ఉన్నతాధికారులు ఇప్పటికీ బదిలీలు చేపట్టకపోవటం బాధాకరమన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్య ధోరణిని విడనాడాలన్నారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ మాదిరిగానే గిరిజన సంక్షేమ శాఖలో పని చేస్తున్న పండిట్ పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేసి వారికి పదోన్నతులు కల్పించాలన్నారు. కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలు ప్రారంభించి 11 సంవత్సరాలు గడుస్తున్న నేటికి ఒక్క పోస్టు మంజూరు కాలేదన్నారు. జీఓ 317 అమలుకాబడి రెండున్నర సంవత్సరాలు గడిచినా మోడీఫైడ్ సర్వీస్ రూల్స్ రూపొందించి విడుదల చేయక పోవడం అధికారుల నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనబడుతుందన్నారు. 15సంవత్సరాలుగా సీఆర్‌పీలు శ్రమదోపిడికి గురిఅవుతున్నారని, వీరి సర్వీస్‌ను రెగ్యులైజ్ చేసే అవకాశం ఉన్నా, అధికారులు వీరి పై సవితి తల్లి ప్రేమ చూయిస్తుందన్నారు. సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే ట్రైబల్ కమిషనరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.కృష్ణారావు, బి.మంగీలాల్, కోశాధికారి ఎం.నాగేశ్వరరావు, సక్రాం, దేవ్‌సింగ్, రాంబాబు, మాన్సింగ్, తారా, పద్మ, వెంకటేశ్వర్లు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరాలి



విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలను అందజేస్తున్న ఖమ్మం యూత్ అసోసియేషన్ సభ్యులు

చింతకాని: ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యాభివృద్ధి సాధించాలని ఎంపీటీసీ సభ్యుడు మార్గం కొరివీరమ్మ విద్యార్థులకు సూచించారు. మండలంలోని బస్వాపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఖమ్మం నగరానికి చెందిన ఖమ్మం యూత్ అసోసియేషన్ సభ్యులు స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందించటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులే ఉత్తమ ర్యాంక్‌లను సాధిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలను అందజేసిన ఖమ్మం యూత్ అసోసియేషన్ సభ్యులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కొదుమూరు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పాఠశాల హెచ్‌ఎం రుద్ర ఇందిర, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు ఆవుల అల్లెమ్మ, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

రామానగరం పాఠశాలలో..



నోట్‌పుస్తకాలు, వాటర్ క్యాన్లు అందజేస్తున్న దాతలు

సత్తుపల్లిరూరల్: మండలంలోని రామానగరం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు స్థానిక నవరంగ మెడిల్‌షాప్ యాజమాన్యం ఎస్‌కె మస్తాన్, షాహెద్ దంపతులు నోట్‌పుస్తకాలు, పలకలు అందించారు. అదేవిధంగా ఎల్ఐసీ ఏజెంట్ గంగ్ర కేశవరెడ్డి విద్యార్థుల తాగునీటికై మూడు వాటర్ కూలింగ్ క్యాన్లు అందించారు. స్థానిక వ్యాపారి రమేష్, ఆర్ఎంపీ వైద్యుడు సురేష్‌లు భవిష్యత్‌లో పాఠశాలకు కావాల్సిన అవసరాలను తీర్చడానికి ముందుకొచ్చారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం ఎం.జయరాజు, హెచ్‌ఎం పి.పుల్లారావు, ఉపాధ్యాయులు ఐ.నాగేశ్వరరావు, సుధాకర్, ప్రవీణ, రాజేశ్వరి, శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.